# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 17-11-2025 పేజీలు : 7




# చేపల ఉత్పత్తిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్

**చేప పిల్లలు, రొయ్యల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తాం**

**మత్స్య కారుల  సంక్షేమం, ఆభివృద్దే ప్రభుత్వ ధ్యేయం**

**మంత్రి వాకిటి శ్రీహరి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):** మత్స్యకారుల సంక్షేమం, ఆభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లో శాసన సభ్యులు కడియం శ్రీహరి,రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, రాష్ట్ర తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రాజ్ఞానేశ్వర్,తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స శాఖ సంచాలకులు నిఖిల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, లతో కలసి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 12 లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు

మిగతా 7లో...

## ప్రత్యేక లోక్ అదాలత్ లో 5025 కేసులు పరిష్కారం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):**

**వరంగల్ పోలీస్ కమిషనరేట్  వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5025 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 89 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.**

# మంత్రుల సహకారంతో జిల్లా అభివృద్ధి..

**- ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో సేద తీరనున్న భక్తులు**

**- రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా సమీపంలోని గట్టమ్మ దేవాలయం గుట్ట వద్ద నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేద తీరే అవకాశం ఉందని,తల్లికి తలవంచందే భక్తులు ముందు కదలరని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లి దేవాలయం వద్ద 45 లక్షల రూపాయలతో నిర్మించతల పెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర,గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చంద్రర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని,దీనిలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరమే ముందుకుసాగు తారని, మజాతీయ రహదారి ఆనుకొని ఉన్న గట్టమ్మ తల్లి ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం భక్తులు సేద తీర్చుడానికి అనేక స్థలాలు ఉన్నాయని, నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జికి నిధులు సరిపోని పక్షంలో అదనపు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదు
- టీఎస్ జేయు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం
- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి
- టి.ఎస్.జే.యు ఆధ్వర్యంలో ఉచిత వైద్య, నేత్ర పరీక్ష మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు



**వరంగల్ సిటీ, నవంబర్ 16(ప్రజాజ్యోతి):** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఆదివారం నగరంలోని 22వ డివిజన్ పరిధి వాసవి కాలనీలో గల ఇన్నర్ వీల్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని (నేషనల్ ప్రెస్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య, నేత్ర పరీక్ష మరియు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టి.ఎస్.జే.యు) వరంగల్ జిల్లా బాధ్యులకు అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా స్వేచ్ఛకు, పరిధికి భంగం కలిగించేలా ఎవరూ కూడా ప్రవర్తించకూడదని అన్నారు. అలాగే సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి సమాజాభివృద్ధికి ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టు వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. వృత్తి బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ జర్నలిస్టులందరికీ నేషనల్ ప్రెస్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎస్ జేయు వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి మాట్లాడుతూ టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి అనిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో టీఎస్ జేయు అన్నివేళలా ముందుంటుందని, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్లకు అతీతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జర్నలిస్టులందరికీ టీఎస్ జేయు పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ షుకూర్, ఏజే మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ రమేష్, ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు, వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గజ్జె గోవర్ధన్, టీఎస్ జె యు రాష్ట్ర నాయకులు నాగరాజు,నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, గంగరాజు, కృష్ణ, కోశాధికారి సత్యం, కార్యవర్గ సభ్యులు అవినాష్, శ్రీహరి, సురేష్, రాజు, అశోక్, డా.దయాకర్ వైద్య బృందం, ఎంజీఎం బ్లడ్ బ్యాంకు సిబ్బంది, శరత్ ఐ హాస్పిటల్ సిబ్బంది మరియు జర్నలిస్టులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఆగి ఉన్న ఇసుక లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు



**రఘునాథపల్లి, నవంబర్ 16 ( ప్రజాజ్యోతి)** తాండూరు-వికారాబాద్ బస్సు ప్రమాదం మర్చిపోకముందే, మరో దారుణ ఘటన వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఆదివారం తెల్లవారుజామున రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామం సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న ఇసుకలారీని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోడ్డుపై ఆగి ఉన్న ఇసుక లారీ (%+07ఖఖ%5469)ని వరంగల్ డిపో ఆర్టీసీ బస్సు (%+03%0046) బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు ప్రయాణికులు మృతి చెందగా ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతులు పులమాటి ఓం ప్రకాష్, దిండిగల్, నవదీప్ సింగ్ హనుమకొండ మృతి చెందారు. గాయాలైన ప్రయాణికులను పోలీసులు జనగామ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. బస్సు డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# ముమ్మరంగా విద్యుత్ మరమ్మత్తు పనులు

**ఏటూర్ నాగారం నవంబర్ 16 ప్రజా జ్యోతి**



మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా విద్యుత్ లైన్ విద్యుత్ సరఫరా అంతర్యం ఏర్పడడంతో మంత్రివర్యులు దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి. సీతక్క ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకుల సహకారంతో ఏటూరునాగారం మండల కేంద్రంలోని 1వ 10వ 12వ వార్డుల పరిధిలోని ఒడగూడెం, పద్మశాలి వాడ, మనసపల్లి .కాపువాడలలో గత కొన్నేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో విద్యుత్ శాఖ ఏ ఈ.అశోక్ దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెస్ మండలపార్టీ నాయకుడు రంజిత్ కుమార్. దగ్గరుండి మరి విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులు ముమ్మరంగా చేయించడం జరిగింది. ఆయన సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు గంపల శివకుమార్. పడిదల హనుమంతు. మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఊకల్లు పల్లె దవాఖానకు ఫర్నిచర్ అందించిన శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి నవంబర్ 16 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఊకల్లు గ్రామంలో శనివారం పల్లె దవాఖానా సిబ్బంది వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి పల్లె దవాకర్లకు 6 కుర్చీలు 1 టేబుల్ ను అందించారు. సిబ్బంది ఆయనకు ఫర్నిచర్ అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో డిఆర్ఎస్ ముఖ్య నాయకులు గిద్దె భారతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆమె ఇంటికి వెళ్లి అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకొని తొందరగా రికవరీ కావడానికి మంచి మందులను వాడాలని సూచించారు. ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం రాయపర్తి చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మండల పార్టీ నాయకులు ఎలమంచ



శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణ మూర్తి పూజారి ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, చందు లక్ష్మన్, స్థానిక నాయకులు అయిన ఉపేందర్ రెడ్డి, పాము మనోహర్, సదా శ్రీనివాస్, పోలేపక భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి ప్రసాద్ ను సన్మానించిన మిత్ర బృందం



**వరంగల్ సిటీ, నవంబర్ 16(ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట కు చెందిన న్యాయమూర్తి డాక్టర్ కంచ ప్రసాద్ ను వారి మిత్ర బృందం ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొంది హైదరాబాదు లోని ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు 13వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా పదవి బాధ్యతలు స్వీకరించి వారి స్వగ్రామమైన రంగసాయిపేటకు విచ్చేసిన సందర్భంగా కంచ ప్రసాద్ ని మిత్ర బృందం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గుండు పూర్ణచందర్, బుక్క సతీష్ కుమార్, మండల హేమంత్, దామెరకొండ కరుణాకర్, పాలడుగుల హరికుమార్, దేవులపల్లి కమలాకర్, కొక్కొండ భాస్కర్, ముగ్ధంపురం బుచ్చిబాబు, శంకేసి సుధాకర్, శంకేసి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు

**మృతుడి కుటుంబ సభ్యులకు ఓదార్పు**

**రాష్ట్ర కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య**



ఏటూర్ నాగారం నవంబర్ 16 ప్రజా జ్యోతి అధైర్య పడవద్దు అంటూ మృతుడు కుటుంబ సభ్యులను ఆదివారం మండలంలోని, రోహీర్ గ్రామానికి చెందిన దొంగిరి నరేష్ ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పరామర్శించి,మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, మండల నాయకులు గంపల శివకుమార్ .మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,మండల యూత్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముస్తఫా,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్ శ్రావణ్,రిజ్వాన్,గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, జోడే నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వన భోజనాలతో ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుంది

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

- పద్మశాలి వనభోజన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సురేఖ



**వరంగల్ సిటీ, నవంబర్ 16(ప్రజాజ్యోతి):**
వన భోజనాలతో ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంబంధాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం నగరంలోని ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్ లో జరిగిన పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ కి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి సురేఖ ని నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. నాటి రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలను ఆశించి వన భోజనాలు జరుపుకునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపుకునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసుదైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీ, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంబంధాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి అన్నారు. వన భోజనాల తర్వాత కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్లో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని, కొత్తవాడ పద్మశాలి చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం కొనుటకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, పట్టణ పద్మశాలి అధ్యక్షులు ఆడెపు రవీందర్, గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్, కార్యదర్శి గోరంటల రాజు, వోడ్నాల నరేందర్, గుండు ప్రభాకర్, గుండు కామేశ్వర్, బాసాని శ్రీనివాస్, ఎలుగం సత్యనారాయణ, గుండు పూర్ణచందర్ చందన, పట్టణానికి చెందిన పద్మశాలి కులస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సిరికొండ

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్16**



సీనియర్ జర్నలిస్టు కవి రచయిత దివంగత ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మోరంచ పల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరగగా ఆదివారం సాయంత్రం మండలి విపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు రాఘవులు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

## డాక్టర్ విమలాకర్ రెడ్డి కుంజర యాత్ర నిర్వాహకులు



**ప్రజా జ్యోతి జఫర్ గడ్నవంబర్ 16**
జఫర్ గడ్ మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమముడాక్టర్ విమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుంజర యాత్ర లో భాగంగా కిమ్స్ మరియు సన్ షైన్ హాస్పిటల్స్ డాక్టర్ లచే వారి సహకారము తో జఫర్ గడ్ గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు సేవలో నిమగ్న మై చేయగా మండలం లోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన 300 మంది పేషంట్లకు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరం లో ముఖ్యంగా జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ నిర్ధారణ, అల్ట్రాసౌండ్,ఇసిజీ, ఎండోస్కోపీ,సిబిపి, కాలేయ పని తీరు పరీక్ష, మూత్ర పిండాల పని తీరు, రాండం రక్త పరీక్ష, కోలేస్ట్రాల్ హృదయ సంబంధిత హైపటైటీస్ బి మరియు సి స్క్రినింగ్ పరీక్షలు గుండె కండరాల పని తీరు లాంటి దాదాపు గా 25 వేల రూపాయల విలువ గల పరీక్షలు చేసిన ఆయా ప్రత్యేక నిపుణులైన డాక్టర్ ల బృందం పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించి మందులు మరియు వ్యాది నిర్ధారణ రిపోర్టులు అందించారు.ఈ కార్యక్రమం లోసర్జికల్ గ్యాస్ట్రో ఎ0టారాలాజీ మరియు మెడికల్ గ్యాస్ట్రో ఎంటారలాజీ, ఇంటర్నల్ మెడిసిన్ విభాగాల డాక్టర్ సేవలు అందించారు. డాక్టర్ విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ కుంజర యాత్ర భాగంగా ఇది 31వది అని నెలకు రెండు క్యాంపు లు తెలంగాణ లో ఎక్కడైనా నిర్వహిస్తామని ఇప్పటి వరకు రాష్టం లో వివిధ జిల్లాలలో ఎనిమిది వేల పైగా ఉచితంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరిగిందని వ్యాధి నిర్ధారణ చేసి కౌన్సిలింగ్ మరియు ఉచితంగా మందుల పంపిణి జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం ఇంచార్జ్ డాక్టర్ జయంత్ మరియు గణేష్ నగర్ ఉత్సవ కమిటీ నిర్వాకులు పట్టపూరి విజయ్ బత్తుల నరేష్ మాతారాశి రాజు పట్టపూరి రఘు అఖిల్ శ్రీకాంత్ అజయ్ రజినీ కాంత్ భరత్ వినయ్ కర్ణాటక సునీల్ అనిల్ సాకి రాము గాడిబోయిన శివ రిక్కీ కిక్కు తదితరులు పాల్గొన్నారు. బీద వారికి విలువ అయిన ఉచిత వైద్య పరీక్షలు చేసి,ఉచిత మందులను అందించిన కుంజర యాత్ర వైద్య బృందం ను మరియు జఫర్ గడ్ గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఇలాంటి ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు తిరిగి జరుపాలని నిర్వాహకులను వివిధ గ్రామాల ప్రజలు కోరారు.

# వివాహ వేడుకలకు హాజరైన సూర్య

**ఏటూర్ నాగారం నవంబర్ 16 ప్రజా జ్యోతి**
ఏటూరునాగారం మండల కేంద్రంలోనీ శ్రీనివాస్ కల్యాణ్ మండపంలో ఆదివారం ఆలం సత్యరావు-నిర్మల కుమారుడు శరత్ -దీపిక వివాహా వేడుకలకు మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, నాయకులు గంపల శివకుమార్. పడిదల హనుమంత్.జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్ కుమార్,ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది రాజు



కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు,తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,సర్వ సాయి,మండల యూత్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముస్తఫా,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్ గోపాల్,శ్రావణ్,రిజ్వాన్,ముజామిల్,గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, జోడే నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్ ను ప్రారంభించిన

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి




**పాలకుర్తి నవంబర్16/ ప్రజా జ్యోతి/**
మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు ను ఎమ్మెల్యే మామిడాల అసోసిని రెడ్డి ఆదివారం ప్రారంభించడం జరిగినది. దాదాపు 100 పందికి బిపి, డయాబెటిక్ పరీక్షలు నిర్వ హించారు. ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు ఆహార నియంగాలు పాటించాలని తెలిపారు.అనంతరం ప్రభుత్వ దావఖానలో ఆశ వర్కర్ల కు కుర్చీల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్కు వచ్చే పేషంట్లతో ఆప్యాయతతో పలకరించి వారు చెప్పే అనారోగ్య సమస్యలను తెలుసుకొని వైద్యులకు వివరించాలని ఆశ వర్లకు సూచనలు ఇచ్చారు. సేవా కార్యక్రమాలలో లైన్స్ క్లబ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ,మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, భూమా రంగయ్య, మాజీ ఎంపీపీ యాక సోమయ్య, శ్రీనివాస్,డాక్టర్ యాక సోమయ్య,లయన్స్ క్లబ్ అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్, ఎర్రబెల్లి రాఘవరావు,మెడికల్ ఆఫీసర్ డా. సిద్ధార్థ్ రెడ్డి, దేవసాని కృపాకర్, పబ్బా సంతోష్, నంగునూరి రవీందర్, పన్నీరు సారంగపాణి, జోడు యాకన్న, వర్రే వెంకన్న, బజ్జూరి వేణుగోపాల్, ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది, ప్రజాప్రతి నిధులు తదితరులు.

# పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**వరంగల్ సిటీ, నవంబర్ 16(ప్రజాజ్యోతి):** నగరంలోని 4 వ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి ఆదివారం కాలనీ వాసుల ఆధ్వర్యంలో శంకుస్థాపన భూమి పూజ చేశారు. పండితులు పోలోజు భాస్కర చారి ప్రత్యేక పూజలు, మంత్రోత్సవాలతో భూమి పూజ గావించారు. కార్యక్రమానికి సత్యం కంప్యూటర్స్ చైర్మన్ గంట రవికుమార్ మరియు స్థల దాత బండి ప్రవీణ్ సహకారంతో ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్, రామానుజ జగదీశ్వర్, శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నాగ బండి శ్రీనివాస్ గుప్తా లు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగరాజు రవి, కొండబత్తుల అశోక్, సాంబయ్య, తేజవత్ దేవ్, రమేష్, రూబెన్, హరిప్రసాద్, వడిచర్ల ప్రసాద్, కూచన కవిత, శ్రీనివాస్, బోరిగం కుమార్, జూలపల్లి ప్రహ్లాదరావు, పత్తిపాక రవికుమార్, టీచర్స్ కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్, గణేష్ నగర్ కాలనీ అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్, వినాయక నగర్ కాలనీ అధ్యక్షులు సుభాష్ రావు, సత్యసాయి నగర్ కాలనీ వాసులు తరిగెల శ్రీధర్, తెలంగాణ కాలనీ అధ్యక్షులు పెద్ది ఎల్లయ్య, విజయగిరి మాల్యాద్రి, రామాంజనేయ స్వామి, శ్రీరామ్ నగర్ కాలనీ నిమ్మల సదానందం, అశోక్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

### సీనియర్ జర్నలిస్టు రాఘవులు కుమార్తె వివాహ వేడుకల్లో

# మంత్రి సీతక్క ఎమ్మెల్యే సత్తన్న మాజీ ఎమ్మెల్యే రమణన్న

### నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15** సీనియర్ జర్నలిస్టు కవి రచయిత, దివంగత సీనియర్ జర్నలిస్టు ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మొరంచ పల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరగగా రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మంత్రితోపాటు ప్రముఖులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు

### గాంధీనగర్ క్రాస్ వద్ద బీటీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేసిన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్16**

వచ్చే ఏడాది జరుగనున్న మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని,జాతరకు వచ్చే భక్తుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు.ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంగణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో,క్రాస్ రోడ్డు వద్ద రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా రూ.25 కోట్లతో గాంధీనగర్ గణపురం మండలం టు జంగాలపల్లి(ములుగు జిల్లా) పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధ గిరిజన మేడారం సమ్మక్క%-% సారక్క జాతర సమీపిస్తున్న నేపథ్యంలో, జాతరకు వెళ్లే మార్గాలలో ఎక్కడా రోడ్ల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడటమే సీఎం ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా ఈ మార్గాల్లో బీటీ రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ, మరమ్మత్తులు పనులను వేగంగా పూర్తి చేసి, మేడారం జాతర ప్రారంభం నాటికి అన్ని రహదారులను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. సదరు కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయకుండా, నాణ్యత విషయంలో రాజీపడకుండా, నిర్దిష్ట గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్16**

ఆదివారం కుందురుపల్లి ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన గణపురం బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకుడు మార్క సాయి గౌడ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు మార్క సాయి గౌడ్- దీప్తి ను ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి వారి వెంట ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ లు మంద అశోక్ రెడ్డి,దాసరి రవి పటేల్,గ్రామశాఖ అధ్యక్షులు హాఫీజ్,మామిడి రమేష్,సీనియర్ నాయకులు ఉడుత సాంబయ్య,తోట శ్రీనివాస్ పటేల్,పిన్నింటి శ్రీనివాస్ రావు,యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, పిన్నింటి మణిదీప్ రావు,ఎండి ఇమ్రాన్, ఎండీ వాజిత్, సాయిరాం, చక్రి, సందీప్, అభి, సోన్ను,నందు, నిఖిల్,వడ్లకొండ రాహుల్, రాకేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### జల్లి మాజీ సర్పంచ్ జక్క కొమరయ్య పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావు పేట నవంబర్ 16 ( ప్రజా జ్యోతి)**

మాజీ ఎంపీపీ %ద% బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమరయ్య అనారోగ్యంతో ఉదయం మృతి చెందారు విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి జల్లి గ్రామానికి చేరుకొని జక్క కొమురయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.కొమురయ్య భౌతికాయాన్ని సందర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షుడు. క్లస్టర్ బాధ్యులు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ,ఖానాపురం మాజీ ఎంపీపీ. మాజీ మార్కెట్ చైర్మన్. చెన్నారావుపేట మాజీ జెడ్పిటిసి.సొసైటీ చైర్మన్లు. నియోజవర్గ నాయకులు. డైరెక్టర్లు. మాజీ సర్పంచ్లు .మాజీ ఎంపిటిసిలు. మండల పార్టీ నాయకులు. గ్రామ పార్టీ అధ్యక్షులు.కార్యకర్తలు. ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి బాల్యమిత్రులు ఆర్థిక సహాయం అందజేత


**రాయపర్తి నవంబర్ 16 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వెంకటేశ్వర పెల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవ శాత్తు మృతి చెందిన మంద వెంకన్న కుటుంబ సభ్యులను ఆదివారం వెంకన్న 10 వ తరగతి స్నేహితులు పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి 8000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని 10 వ తరగతి విద్యార్థులు అందించగా గ్రామంలోని స్నేహితులు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులను కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలోమంద.యాకుబ్ రెడ్డి , కాయిత వెంకన్న ,కొనుకటి.నర్సిరెడ్డి ,కోనుకటి.మహేందర్ ,గొట్టం. రాజుఆరె ళ్లిఅప్పలయ్య, అబోతు.చేరాలు ,మడిపెద్ది.వెంకన్న,ఏసిరెడ్డి.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లను సందర్శించిన జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్16**



ప్రసిద్దిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) ఏదులాపురం శ్రీనివాస్ చారి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట లాయర్ రమేష్, జర్నలిస్టులు జాలిగం రాజు, వివేకానంద తదితరులు ఉన్నారు.

## రామాలయంలో శివలింగం, నవగ్రహాల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

గణపురం ప్రజాజ్యోతి నవంబర్16



ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని రామాలయం భక్తిశ్రద్ధలతో శివలింగం, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం కనులపండువగా సాగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శివలింగం, నవగ్రహాల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సిరికొండ



గణపురం ప్రజాజ్యోతి నవంబర్16

సీనియర్ జర్నలిస్టు కవి రచయిత దివంగత ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మోరంచ పల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరగగా ఆదివారం సాయంత్రం మండలి విపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు రాఘవులు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## కుక్కలు బాబోయ్

**కుక్కల బెడదతో భయపడుతున్న ప్రజలు**

**పట్టించుకోని ప్రభుత్వ అధికారులు - కుక్కల బెడద నివారణకు చర్యలేవి**



ఎల్కతుర్తి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో ప్రతి వార్డులో వీధి కుక్కల సైరా విహారం చేస్తున్నాయి పెద్ద ఎత్తున గుంపులుగా తిరుగుతూ రాత్రంతా మొరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా దారిన వెళుతున్న వారిని కరుస్తూ కుక్కల బెడద రోజురోజుకు ఎక్కువ అవుతూ గ్రామంలో కుక్కల భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. స్కూల్ సమీపంలో కుక్కలు ఉండటం వలన చిన్న పిల్లలు బడికి రావడానికి జంకుతున్నారు ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన జనవాసాల్లో వీధి కుక్కలు ఉండకూడదు అని తీర్పు ఇవ్వడం జరిగినది కానీ అధికారులు గ్రామ కార్యదర్శులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి వీధి కుక్కల బెడద లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాల సంక్షేమం కోసమే నూతన పార్టీ కార్యాలయం

**స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి**

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



పాలకుర్తి నవంబర్16/ ప్రజా జ్యోతి /

ప్రజల సంక్షేమానికి నూతన కాంగ్రెస్ పార్టీ కార్యా లయమును ఆదివారం మండల కేంద్రంలో ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషిచేసి సర్పంచులు ఎంపిటీసీలు అధిక సంఖ్యలో గెలవాలని కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండడానికి విశాలమైన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజల సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ఈ కార్యాలయం నుంచే రూపుదిద్దు కుంటా యని, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురాలి. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి మీ అందరూ ఇంతకంటే ఎక్కువ శ్రమించాలనిఅన్నారు.అభి వృద్ధి కోసం మేము ఎప్పుడూ మీతోనే ఉంటామనితెలిపారు. ఈ నూతన కార్యాలయం పార్టీ బలోపేతానికి కేంద్రంగా పని చేయాలని ప్రతి రోజు కార్యకర్తలు ఇక్కడికి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ గ్రామానికి సమాచారం తెలిపారు అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించవలసిన బాధ్యత మీ భుజాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గినగాని కుమారస్వామి, రాఘవరావు, యాకంతరావు, భూమా రంగయ్య, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- జాతీయ మాలమహానాడు తెలంగాణ పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య**



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ములుగు నియోజకవర్గం ఇంచార్జి జనగాం రవీందర్ అధ్యక్షతన, హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం ములుగు జిల్లా ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమం కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిట్టిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ..భారత రాజ్యాంగం ఆమోదంలోకి వచ్చిన రోజు నవంబర్ 26న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలోని పౌరులకు హక్కులు,దేశ ప్రజలందరికీ,ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని కల్పించిన మహోన్నత నాయకుడు అని,బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలలోనే ఎక్కడలేని విధంగా మహిళలకు, పురుషులతో సమానమైన హక్కులను కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అయినా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు,వారి హక్కులకు భంగ%శీ% చేస్తున్నారని, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు.అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు చారిత్రాత్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది,అదేవిధంగా మొన్నటికి మొన్న మాలల, అనుబంధ కులాల విద్య ఉపాధి అవకాశాలను జిఓ 99 ద్వారా తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే జిఓ నెంబర్ 99ని సవరించి రోస్టర్ విధానాన్ని సవరించాలని రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున జరిపి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది. పైవిధంగా మాలలకు,దళితులకు ఏ సమస్య వచ్చినా అంబేద్కర్ వారసులుగా ముందుంటూ జాతీయ మాల మహా నాడు రాష్ట్రస్థాయిలోనే కాదు ఢిల్లీ వీధుల్లో సైతం నిరసన చేయాలని నిర్ణయించుకొని ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజ్యాంగ హక్కుల సాధన సభ ద్వారా పలు డిమాండ్స్ తో నవంబర్ 26న ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించుకోవడం జరుగుతుందని,ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు,మాల అనుబంధ కులాల ,దళిత నాయకులు,విద్యార్థి మేధావులు,నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మాదరి రాంబాబు, జిల్లా నాయకులు కాళ్ళ రామకృష్ణ, తోగరు అశోక్,రఘు,దండ్రే శంకర్, ఉళ్లేరావు శ్రవణ్ కుమార్,మంగపేట మండల అధ్యక్షుడు మంచాల నాగేంద్ర కుమార్,వెంకటాపూర్ మండల నాయకులు కుక్కల నారాయణ,నారమల్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలకు బాసటగా నిలిచిన సనాతన హిందూ సేవాసమితి



వరంగల్ సిటీ, నవంబర్ 16(ప్రజాజ్యోతి):

ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా మారిన రెండు కుటుంబాలకు బాసటగా నిలిచారు సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు. ఎటువంటి ఆధారం లేక ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఖాజీపేట మండలం మడికొండ కు చెందిన ఆలేటి మంజుల అనే మహిళకు మరియు పక్షవాతంతో బాధపడుతు, ఒక వైపు వైద్య ఖర్చులు మరో వైపు కుటుంబ పోషణ భారంగా మారి దీనస్థితిలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న అర్వపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు కదారి సారయ్య కు ఇలా రెండు కుటుంబాలకు ఆదివారం రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. తమ సేవ సమితి ద్వారా ఇప్పటికి 132 సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారులు అంచూరి వేణుగోపాల్, ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యుడు వెంపటి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు




ఎల్కతుర్తి నవంబర్ 16 (ప్రజాజ్యోతి)
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ,న్యూ ఢిల్లీ జంతర్ మంతర్‌లో సోమవారం జరగనున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ, కో%-%కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆదివారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండి కార్యకర్తల బృందంతో ప్రయాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఉన్నత పదవులు, స్థానాలు పొందినా కూడా కుల వివక్ష ఇంకా సమాజాన్ని వెంటాడుతూనే ఉందని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి దళితుల ఆత్మగౌరవానికి గుండెపోటు వంటి దెబ్బ అని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలకు తమ మద్దతు ప్రకటించారు.ప్రదర్శనకు బయలుదేరిన వారిలో చిలుముల రమేష్ మాదిగ, అడ్డూరి నవీన్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, గంగారపు రాజు మాదిగ, మైస ప్రశాంత్ మాదిగ, శనిగరపు వంశీ మాదిగ, బొంకూరి రాజేష్ మాదిగ, క్రాంతి మాదిగ తదితరులు ఉన్నారు

## విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

### రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి

హనుమకొండ:16 నవంబర్ (ప్రజాజ్యోతి)
హనుమకొండలోని విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు.మిషనరీ గురించి వివరాలను అధికారులు మంత్రి కి వివరించారు. డెయిరీలోని ల్యాబోరేటరీ, కోల్డ్ రూమ్, మిల్క్ ప్యాకింగ్ విభాగం, ప్రాసెసింగ్ యూనిట్, తదితర విభాగాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డెయిరీని 1969లో ప్రారంభించారని, 15వేల లీటర్ల సామర్థ్యంతో డెయిరీ నడుస్తుందని, డెయిరీ ని ఆధునిక టెక్నాలజీతో ఒక లక్ష సామర్థ్యంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, అధికారులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రథమ ప్రాధాన్యం కింద డెయిరీని అభివృద్ధి చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డెయిరీ అభివృద్ధి విషయమై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్)




సమర్పించాలని కలెక్టర్ను సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.విజయ డెయిరీ ఔట్ లెట్ ను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విజయ డెయిరీ ఔట్ లెట్ ను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విజయ్ డైరీ ఉత్పత్తుల పరిశీలించి, ఉత్పత్తులను మంత్రి కొనుగోలు చేశారు.

## నేడే మహా రుద్ర యాగం

### మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):
ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు సోమవారం నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ, అన్నదానం, వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకుముందు బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## హన్మకొండలో రన్ ఫర్ సోషల్ జస్టిస్

### బీసీ రిజర్వేషన్ల సవరణ చెయ్యకుండ ఎన్నికలకు వెళ్ళితే అగ్గి రాజేస్తాం

### బీజేపీ కి జూబ్లీహిల్స్ ఫలితాలే పునరావృతం అవుతాయి.

### వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):
హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అమరు వీరుల స్తూపం వరకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ సోషల్ జస్టిస్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగానే రిజర్వేషన్ల సాధన ప్రక్కన పెట్టి పార్టీ పరంగా 42% రిజర్వేషన్ల తో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లుతాం అనడం ద్వారా కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందని అన్నారు. బీసీ లకు 42% రిజర్వేషన్లు సాధించకుండా రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీ కి పుట్టగతులు ఉండవని అన్నారు. 42% రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల అఖిలపక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్ళి ఉద్యమించాలని అన్నారు. అలాగే కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్లకు అనుకూలంగా స్పందించి రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీజేపీ పార్టీ కి జూబ్లీహిల్స్ ఫలితలే పునరావృతం అవ్వుతాయి అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ విజయం కాదని, అది ముమ్మాటికీ బీసీల విజయమే అని అన్నారు. రాష్ట్రము లో బీసీల్లో చైతన్యం వచ్చిందని, ఏ పార్టీ అయ్యేతే బీసీలను విస్మరిస్తాయే ఆ పార్టీకి తప్పకుండ గుణపాఠం చెప్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో పోటీ ప్రధాన పార్టీల మధ్య ఉండదని, బీసీ వర్సెస్ ఓసీల మధ్య నే ఉంటుంది అని అన్నారు. ఈ రోజు జరిగిన ర్యాలీలో బీసీ జేఏసీ నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, బోనగాని యాదగిరి గౌడ్, షైన్ కుమార్ యాదవ్, డా. చిర్ర రాజు గౌడ్, డా. సంగాని మల్లేశ్వర్, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజ దేవి, బచ్చు ఆనందం, అరెగంటి నాగరాజు, భీమగాని యాదగిరి, ఐలి చంద్రమౌళి, వల్లల జగన్, పెరుమాండ్ల అనిల్, తుపాకుల రవి పంజల మధు, కోలా ప్రతాప్, తెల్ల సుగుణ, కిషోర్, చాగంటి రమేష్, హైమావతి, మౌనిక, ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన ఇ.వి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):
రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి హనుమకొండకు వచ్చిన సందర్భంగా, రోడ్లు %భ% భవనాల గెస్ట్ హౌస్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు ను శాలువాతో సత్కరించారు.

# చేపల ఉత్పత్తిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్

**చేప పిల్లలు, రొయ్యల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తాం**

**మత్స్య కారుల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి వాకిటి శ్రీహరి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):** మత్స్యకారుల సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లో శాసన సభ్యులు కడియం శ్రీహరి,రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, రాష్ట్ర తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రాజ్ఞానేశ్వర్,తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స శాఖ సంచాలకులు నిఖిల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, లతో కలసి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 12 లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.మత్స్య కారుల సంక్షేమమే ధ్యేయంగా ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల చెరువుల్లో 84 కోట్ల చేప పిల్లులు, 10 కోట్ల రొయ్య పిల్లలు వదలేందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. చేప పిల్లల పంపినీ పారదర్శకంగా ఉండేలా చెరువుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మత్స్య సంపద మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మత్స్య శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.123 కోట్లు కేటాయించారని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో చేప పిల్లల, రొయ్యల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తామని చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో మత్స్య పరిశ్రమపై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ధర్మసాగర్ చెరువు రిజర్వాయర్ లా కాకుండా పర్యాటక కేంద్రంగా చేపల రకాలను బట్టి ఏ చేపలను ఏ నిష్పత్తిలో విడుదల చేయాలో అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రొయ్య పిల్లల పెంపకానికి కృషి చేస్తామని, మత్స్యకారులు జీవితాలు బాగుపడేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మత్స్యకారులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని, పిల్లలలకు మంచి విద్యాబుద్ధులు చెప్పించాలని సూచించారు. విద్యతోనే మంచి స్థాయికి చేరుకుంటామని అన్నారు.చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా జరిగేలా ఏ చేప దాని సైజ్ అవి ఎన్ని చేప పిల్లలు అని తెలిపేలా చెరువుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మత్స్య సంపదపై రాష్ట్రంలో 5 లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు చెప్పారు. చేపల ఉత్పత్తి కేంద్రాలు గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మత్స్య కారులకు కోటి 40 లక్షలతో బీమా ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. మత్స్య కార సహకార సంఘాల్లో మత్స్యకారులకు సభ్యత్వం కల్పిస్తామని అన్నారు. మత్స్య కారులకు చేపల విక్రయానికి మొబైల్ వాహనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్లో రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా చేప పిల్లల విడుదల కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సాగునీటి పారుదల శాఖ అధికారులు తూముల ద్వారా నీళ్లు వదిలిపెట్టినప్పుడు చిన్న చిన్న చేప పిల్లలు అన్ని కూడా కొట్టుకపోతున్నాయి. తద్వారా వారికి రావాల్సిన దిగుబడి రావడం లేదన్నారు. కాబట్టి సాగునీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ఐరన్ తో చేసిన గ్రిల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. మత్స్య సహకార సంఘంలో 560 మంది వరకు సభ్యులు ఉన్నారని, ఇంకా 160 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సంఘంలో సభ్యత్వ అర్హతల ప్రకారం ఒక చెరువు విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని ఇవ్వాలన్నారు. మత్స్యకారులు ప్రమాదవశాత్తు చనిపోతే ఎవరికైతే సభ్యత్వం ఉన్నదో వాళ్లకు ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. చేపల ఉత్పత్తి లో దేవాదుల ఎత్తిపోతల పథకం కింద 7 రిజర్వాయర్లు ఉన్నాయని, దాదాపు 7 రిజర్వాయర్ లో కూడా 365 రోజులు నీళ్లుంటాయి.. చేపల పెంపకానికి ఇవన్నీ చాలా అనువైన రిజర్వాయర్లు అని , ఒక్కొక్క రిజర్వాయర్లో 12 లక్షలు, పెంచే అవకాశం ఉందన్నారు. రెండు రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపక కేంద్రాలను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలకు, ముదిరాజ్ కుటుంబాలకు, గంగపుత్ర కుటుంబాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్లో రూ. 123 కోట్ల రూపాయలను కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా ఒక అద్భుతమైనటువంటి స్వర్ణ యుగాన్ని ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ సంచాలకులు నిఖిల మాట్లాడుతూ వ్యాప్తంగా 122 కోట్లతో 26వేలకు పైగా చేప పిల్లల్ని ఆమని దీని ద్వారా వదులుతున్నామని దీని ద్వారా నాలుగు నుండి ఐదు లక్షల మంది మస్య కుటుంబాలకు ఆదాయం చేగురుతుందన్నారు. చేపల పిల్లలను చెరువులో అధికారులు వదిలే సమయంలో సమయంలో సొసైటీ సభ్యులు చేపల సైజు, సంఖ్యను పరిశీలించాలన్నారు. తదుపరి ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో 830 చెరువులు కుంటలు ఉన్నాయని అన్నారు. చెరువుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని మొదలుపెట్టామని పేర్కొన్నారు. మనకున్న అన్ని చెరువులలో ధర్మసాగర్ రిజర్వాయర్ అత్యంత పెద్దదని, ఈరోజు చెరువులో 12 లక్షల చేప పిల్లల్ని వదులుతున్నామన్నారు. దానికి సుమారుగా రూ.25 లక్షలు వరకు ఖర్చు పెడుతున్నామని అన్నారు. ఇదే ధర్మసాగర్ చెరువులో గతేడాది 6 లక్షల చేప పిల్లలని వదలాగా 250 టన్నుల వరకు దిగుబడి వచ్చిందని, దాని ద్వారా రూ. 25-30 లక్షల వరకు మత్స్యకారులు ఆదాయం పొందారని తెలిపారు. మత్స్యకారులు, ఇరిగేషన్ అధికారులు చెరువులో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నప్పుడు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, డీడి హనుమంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, చీఫ్ ప్రోమోటర్ మల్లేశం, సోమయ్య,తహశీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్ మత్స్య సహకార సంఘాల సభ్యులు, ,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీహరితో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంబొత్సవంలో కుడా చైర్మన్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):** పాఠశాల విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం హనుమకొండ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ ను మంజూరు చేసిన సందర్భంగా తాత్కాలికంగా హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ స్కూల్ ను పశుసంవర్ధక, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర క్రీడల సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం జెఎన్ఎస్ లోని బాలుర హాస్టల్ లో విద్యార్థులకు సరిపడా రూమ్స్, టాయిలెట్స్, వాటర్ ఫెసిలిటి, బెడ్స్ వంటి సౌకర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల శివారులో కుడా కి చెందిన 20ఎకరాల భూమిలో స్పోర్ట్స్ స్కూల్ శాశ్వత బిల్డింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రికి వివరించారు.ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కే. ఆర్. నాగరాజు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య గార్లు మరియు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, బల్దియా కమిషనర్, మేయర్ శ్రీమతి చాహత్ బాజపేయ్, గుండు సుధారాణి గార్లు, కమిటీ సభ్యులు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, హనుమకొండ డివై ఎస్ వో అశోక్ కుమార్, వెంకటేశ్వర్ రావు, రవి కుమార్, జిమ్నాస్టిక్ కోచ్ దేవిక, రెజ్లింగ్ కోచ్ జైపాల్ లు పాల్గొన్నారు. 2025-2026 సంవత్సరానికి గాను 40మంది బాలురు 40మంది బాలికలను కౌన్సిలింగ్ ద్వారా ఎంపిక చేసి 11 క్రీడలైన అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్, రేజ్లింగ్, హ్యాండ్ బాల్, వాలిబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, టెన్నిస్, క్రికెట్ క్రీడల్లో శిక్షణ ఇస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోండి

**- త్రైత సిద్ధాంత భగవద్గీత పై ప్రచారం- ప్రబోధా సేవ సమితి కమిటీ సభ్యులు**

**నడికుడ నవంబర్ 16 (ప్రజాజ్యోతి)**



హనుమకొండ జిల్లా నడికుడ మండలం వరికోలు నార్లాపూర్ గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత పై గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని సర్వ మానవాళికి సంబంధించిన జ్ఞానం భగవద్గీత లో ఉందన్నారు. సర్వ మతాలకు సమన్వయపరచే త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలను అందరూ చదివి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత లోని అంశాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవడంతో పాటు వాటిని అనుసరించాలని కోరారు. భగవద్గీత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, శ్రీరామోజు రమేష్ చారి, దాసరి గోపికృష్ణ, ఎలగం రామస్వామి,కండె కుమారస్వామి,రావుల రాహుల్ చారి, శ్రీ రామోజు అభిరామ్ చారి, శ్రీ రామోజు సిద్దార్థ్ చారి, బోయినపల్లి సంతోష్, బాణాల రవీందర్, శ్రీదేవి, నక్షత్ర, సరిత, చంద్రమ్మ, జ్యోతి, ప్రియాంక, రాధిక, సుమలత, ఆశ్రిత, అద్వితీయ, జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

# కొత్తపల్లి గోరిలో గంజాయి విక్రయ చక్రంపై పోలీసులు దాడి

**ముగ్గురు నిందితుల అరెస్ట్**

**2.3 కిలోల గంజాయి, 53 గంజాయి చాక్లెట్లు స్వాధీనం**




**కొత్తపల్లి గోరి ప్రజాజ్యోతి నవంబర్ 16**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలపై పోలీసులు దాడి నిర్వహించి ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితులను కొత్తపల్లి గోరి ఎస్సై సాకపురం దివ్యా అరెస్టు చేశారు.ఈ దాడి వివరాలను గణపురం సర్కిల్ సీఐ కరుణాకర్ రావు కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సీఐ కరుణాకర్ రావు కొత్తపల్లి కె గ్రామ శివారులోని కెనాల్ వద్ద గంజాయి విక్రయం జరుగుతున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై దివ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.పంచులు, రెండు ప్రభుత్వ వాహనాలు, డిజిటల్ వెయర్, ఫోటోగ్రాఫర్ సహకారంతో శ్రీమాత రైస్ మిల్–గాంధీనగర్ రోడ్డు మీద సీక్రెట్ ఆపరేషన్ చేపట్టినట్టు వివరించారు. పోలీసులను చూసి పరారయ్యే ప్రయత్నం చేసిన ముగ్గురు అనుమానితులను వెంటనే అదుపులోకి తీసుకొని,వారి వద్ద జరిగిన తనిఖీలో 2.3 కిలోల ఎండు గంజాయి,53 గంజాయి చాక్లెట్లు,3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

**అరెస్టయిన నిందితులు**

1. చోట కుమార్, వయసు 20 సంవత్సరాలు, హమాలీ, కర్ణభూష గ్రామం, కగారియ జిల్లా, బీహార్
2. కుందన్ కుమార్ వయసు 20 సంవత్సరాలు, హమాలీ, కర్ణభూష గ్రామం, కగారియ జిల్లా, బీహార్
3. సంతోష్ కుమార్, వయసు 18 సంవత్సరాలు, హమాలీ, కర్ణభూష గ్రామం, కగారియ జిల్లా, బీహార్

వీరు ముగ్గురూ గోరి కొత్తపల్లి ప్రాంతంలోని శ్రీమాత రైస్ మిల్ వద్ద హమాలీలుగా పనిచేస్తూ గంజాయి విక్రయ చక్రాన్ని నడిపుతున్నట్టు విచారణలో వెల్లడించినట్టు పోలీసులు తెలిపారు. బీహార్ నుంచి గంజాయి తెప్పించి భారీ లాభాలు విచారణలో నిందితులు బీహార్ రాష్ట్రం నుండి కిలోకు రూ.2,000 ధరకు గంజాయి తెప్పించి, భూపాలపల్లి పరిసరాల్లో కిలోకు రూ.50,000 ధరకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్టు అంగీకరించినట్టు సీఐ తెలిపారు. పంచుల సమక్షంలో సీజ్ పంచనామా, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నిర్వహించి అన్ని సాక్ష్యాలను మాల్ఖానాకు అప్పగించినట్టు సమాచారం.తదనంతరం ముగ్గురు నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పేర్కొన్నారు.

**మాదకద్రవ్యాలపై పోలీసుల హెచ్చరిక**

ఈ సందర్భంగా సీఐ సిహెచ్ కరుణాకర్ రావు మాట్లాడుతూ మా సర్కిల్ పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము.యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోంది.గ్రామాలు, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులు చేపడుతున్న నేర నిరోధక చర్యలకు సహకరించాలి అని చెప్పారు. అలాగే,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు యువతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్టు తెలిసినా వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్ రావు తో పాటు ఎస్సై దివ్య,రెండవ ఎస్సై షా ఖాన్, హెడ్ కానిస్టేబుల్ కే రమణయ్య, కానిస్టేబుల్స్ హరీష్,లింగన్న,కిరణ్ సింగ్,ఉపేందర్,కుమారస్వామి పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు

**- అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేయడానికి కృషి**

**- రాష్ట్ర పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు జరుగనున్న శ్రీమేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల విషయంలో అనుకున్న సమయంలోనే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని,భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని పునరుద్ధరిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బంధువుగా బాధ్యుడిగా వ్యవహరిస్తూ అమ్మవార్ల జాతరను విజయవంతం చేయడానికి చొరవ చూపుతున్నారని,అమ్మవార్ల కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడమే కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారంలో ఒక రోజు పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు చేస్తున్నామని,అన్ని అభివృద్ధి కార్యక్రమాలను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని తెలిపారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రానున్న మేడారం జాతర సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం నుండి తాడ్వాయి మండల కేంద్రం వరకు పలు వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో పాటు వారికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.భక్తి శ్రద్ధ బాధ్యతతో పనిచేస్తూ ముందుకు సాగుతున్నామని ఎన్ని కోట్ల మంది భక్తులు వచ్చిన ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గా రావు,ఈఓ వీరస్వామి,ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్,ఇరిగేషన్ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,సంబంధితశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా డాక్టరు నరసింహ "రాజే" అంటూ నినదించిన గ్రామ ప్రజలు

**కొడకండ్ల నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :**



మా డాక్టరు నరసింహా "రాజే" అంటూ కొడకండ్ల ప్రజలు నినదించారు. శుక్రవారం డి ఎం అండ్ హెచ్ఓ కొడకండ్ల మండల కేంద్రంలోని నరసింహారాజుకు చెందిన మాతృశ్రీ క్లినిక్ ను సీజ్ చేశారు. దీంతో శనివారం ఉదయం కొడకండ్ల మండలానికి చెందిన ప్రజలు ఆయనకు మద్దతుగా స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ వద్ద గుమికూడి, ఆందోళన తెలిపి, ఆయనపై కేసు ఎత్తివేయాలని కోరారు. గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున శాంతియుత బైక్ ర్యాలీ నిర్వహించగా, వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. కొడకండ్ల మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు అత్యవసర సమయాలలో 24 గంటలు అందుబాటులో ఉండి తక్కువ ఖర్చుతో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ, ప్రజలలో ఒకరిగా కలిసిపోయారు. మారుమూల మండల కేంద్రమైన కొడకండ్లలో ప్రభుత్వ వైద్య సిబ్బంది కొరతతో , అత్యవసర సమయాలు, రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రాథమిక వైద్యాన్ని పొందటానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడకుండా మాతృ శ్రీ క్లినిక్ ద్వారా ప్రాథమిక వైద్య సేవలు పొందుతున్నారు. అయితే ఒక్కసారిగా ఆరోగ్య కేంద్రాన్ని సీజ్ చేశారన్న విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు ఆర్ఎంపీ వైద్యుని కి మద్దతుగా వందలాదిమంది ప్రజలు మద్దతు తెలుపుతూ ర్యాలీ నిర్వహించి బంధు చేయడం చర్చనీయా అంశంగా మారింది.

# ఖానాపూర్ మండల ప్రజలకు ఎస్సై సూచనలు

**ఖానాపూర్/ నవంబర్ 16 (ప్రజాజ్యోతి)**



ఖానాపూర్ మండల ప్రజలకు ఎస్సై రఘుపతి పలు సూచనలు చేశారు. పరిసర మండలాలలో సైబర్ నేరగాళ్లు బ్యాంకు రుణాల పేరిట అమాయక ప్రజల బ్యాంకు ఖాతా నుంచి ఆన్లైన్ ట్రాన్స్ఫర్ ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. అపరిచిత వ్యక్తులు బ్యాంకు ఖాతా నెంబర్, ఓటిపి మొదలగు వివరాలను అడిగితే ఇవ్వకూడదన్నారు. వాట్సాప్ లో బ్యాంక్, ఆర్టీఏ సంస్థల పేరుపై వస్తున్న ఏపీకే ఫైల్ ఓపెన్ చేయడం వల్ల తమ బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా పొరపాటున మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేసి సైబర్ మోసం జరిగిన తీరును వివరించాలన్నారు.అలాగే సైబర్ క్రైమ్ వెబ్సైట్ %ట్టజూం://ఓఎవతీఛతీఱఎవ.న్రీశ.ఱఅ% లో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ లో 5025 కేసులు పరిష్కారం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5025 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 89 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1011, ఈ పెట్టి కేసులు -1281, డ్రంకెన్ అండ్ డ్రైవ్ , మోటార్ వెహికల్ చట్టం కేసులు-2533, సైబర్ కేసులు -200 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 89,43,506 రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.